


సోమవారం 8 జూన్ 2026 పేజీలు : 10

## కృషి డిఫెన్స్ కాలనీ లో పర్యటించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



## కొండాపూర్‌లో అనుమతుల పేరుతో

# అక్రమ నల్లమట్టి రవాణా








అనుమతులు లేకుండా రాత్రి వేళలో మట్టి రవాణా.

కొండాపూర్ పెద్ద చెరువులో అక్రమాలు.

నిరంతరం లారీలు, ట్రిప్పర్ల ప్రయాణంతో రహదారులకు దెబ్బ.



## రైసింగ్ మెడోస్ వెంచర్ అక్రమ భారి ప్రహరీ గోడ నిర్మాణం

కొండాపూర్ మండల పరిధిలోని మునిదేవుని పల్లి గ్రామ శివారులో రైసింగ్ మెడోస్ వెంచర్ లో గేటెడ్ కమ్యూనిటీ అనుమతులు లేకుండా చుట్టు ప్రహరీ గోడలు నిర్మించి ప్రధాన ద్వారం వద్ద ఆర్చులు ఏర్పాటు చేసి గేట్లు బిగించి చుట్టుపక్కల రైతులకు పొలాలకు వెళ్లేందుకు రోడ్లు మూసివేశారు గతంలో అధికారులకు విన్నవించుకున్న ఇప్పటివరకు రైతులు పొలాలకు వెళ్లేందుకు రహదారులు ఇవ్వకుండా ఇబ్బందుల గురి చేస్తున్నారు.



# బుధేరలో జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం

రైతులు మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలి : ఏఎంసి చైర్మన్ ఎం. సుధాకర్ రెడ్డి



**రాయికోడ్ జూన్ 7 (ప్రజా జ్యోతి)** మునిపల్లి మండలంలో జొన్నల కొనుగోలు కేంద్రాలు సరిపోని పరిస్థితి ఏర్పడటంతో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు డీసీఎంఎస్ ఆధ్వర్యంలో బుధేర గ్రామంలో నూతన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసి చైర్మన్ ఎం. సుధాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం జొన్నలకు ప్రతి క్వింటాల్‌కు రూ.3,699 మద్దతు ధర ప్రకటించిందని తెలిపారు. రైతులు దళారులను నమ్మి తక్కువ ధరకు పంటను విక్రయించకుండా, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి లాభం పొందాలని సూచించారు.ప్రతి ఎకరానికి గరిష్టంగా 10 క్వింటాళ్ల వరకు మాత్రమే కొనుగోలు చేయనున్నట్లు వివరించారు. మండలంలోని రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అదనపు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ మాజీ ఎంపీపీ రాంరెడ్డి, మండల అధ్యక్షుడు సతీష్ కుమార్, డీసీఎంఎస్ ప్రతినిధి వినోద్, బుధేర గ్రామ సర్పంచ్ మల్లేశం, కంకోల్ గ్రామ సర్పంచ్ నాగేశం, మాజీ జెడ్పీటీసీ శ్రీశైలం స్వామి, కంకోల్ మాజీ ఉపసర్పంచ్ రమేష్, ఇబ్రహీంపూర్ గ్రామ అధ్యక్షుడు షేక్ అలీ, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కృషి డిఫెన్స్ కాలనీ లో పర్యటించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి







-సమస్యల పరిష్కారానికి హామీ..

**పటాన్ చెరు(ప్రజాజ్యోతి)** పటాన్ చెరు డివిజన్ పరిధిలోని కృషి డిఫెన్స్ కాలనీ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం మాజీ ప్రజా ప్రతినిధులు, బల్దియా అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో సమావేశమై వారు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసు కున్నారు. ప్రధానంగా వర్షాకా లంలో వర్షపు నీరు బయటకి వెళ్లకపోవడం మూలంగా తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నామని కాలనీవాసులు ఎమ్మెల్యేకు తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అతి త్వరలో వర్షపు నీరు తరలించేందుకు ప్రత్యేక డ్రైన్ నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ విభాగం డిఈ కృష్ణవేణికి ఆదేశించారు. హైమాస్ట్ లైట్లు, బిటి రెన్యువల్ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజల కోరిక మేరకు హిందూ, ముస్లిం, క్రిస్టియన్ లు ప్రార్థన మందిరాల నిర్మాణం కోసం వివాదాలు లేకుండా కాలనీలోనే స్థలాలు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. కాలనీలో గల ఇండోర్ స్టేడియం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు నర్రా బిక్షపతి, పృథ్వీరాజ్, శ్రీరాములు, బలవంత్, వెంకటేష్, కాలనీ అధ్యక్షులు అమరేందర్, మాణిక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

-సబ్ కలెక్టర్ ఎన్. ఉమా హారతి



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 7:** డి.ఏ.పి యూరియా సహా ఇతర ఎరువులను గరిష్ట ధర (ఎంఆర్‌పీ) కంటే అధిక ధరలకు విక్రయిస్తే సంబంధిత డీలర్లపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఎన్. ఉమా హారతి హెచ్చరించారు. ఆమె ఒక ప్రకటనలో పేర్కొంటూ..వానాకాలం సాగు సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు ప్రభుత్వ, ప్రైవేట్ విక్రయ కేంద్రాల్లో తగినంతగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎరువుల విక్రయాల్లో ఎవరైనా అధిక ధరలు వసూలు చేసినట్లు ఫిర్యాదులు అందినా లేదా తనిఖీల్లో గుర్తించినా ఎరువుల నియంత్రణ ఉత్తర్వుల ప్రకారం చర్యలు తప్పవని స్పష్టం చేశారు. రైతులు ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని, ఎక్కడైనా అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు గమనిస్తే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే డి.ఏ.పీ. ఎరువుల విషయంలో ఒకే కంపెనీ ఉత్పత్తిపై ఆధారపడకుండా అన్ని కంపెనీల ఎరువులను వినియోగించవచ్చని తెలిపారు. పంటల ప్రారంభ దశలో డి.ఏ.పీ. ఒక్కటే కాకుండా కాంప్లెక్స్ ఎరువులను కూడా వినియోగించాలని, నానో డి.ఏ.పీ., నానో యూరియాను ప్రత్యామ్నాయంగా ఉపయోగించి సమతుల్య పోషక నిర్వహణ పాటించాలని రైతులకు సూచించారు. యూరియా కొనుగోలు కోసం రైతులు యూరియా యాప్ ద్వారా ముందస్తుగా బుకింగ్ చేసుకోవాలన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

అల్లె బల్లె ఆ లింగనం



హత్నూర మండల పరిధిలోని చింతల్ చేరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1993–1994 విద్యార్థులు బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నాడు ఘనంగా జరుపుకున్నారు.ఈ సమావేశం ఏర్పాటు చేసుకొని ఒకరినొకరు ఆత్మీయ పలకరింపులు చేసుకున్నారు.10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు కొన్ని సంవత్సరాల తర్వాత ఒకే చోట కలుసుకొని ఒకరినొకరు యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.చిన్ననాటి జ్ఞాపకాలలో గుర్తు చేసుకుంటూ ఆనాడు చదువు చెప్పిన గురువుల క్రమశిక్షణతో నేడు వివిధ స్థాయిలో స్థిరపడి చిన్ననాటి చిలిపి గుర్తులను నెమరు వేసుకుంటూ ఆనందంగా గడిపారు.అనంతరం భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దామోదర్ రెడ్డి కమ్మరి యాదగిరి సాకలి దశరథ పోచయ్య సుభాష్ గొల్ల నాగేశ సత్యనారాయణ భూపతిరావు భద్రయ్య బీరప్ప రమేష్ ఎండి వలి హైమద్ తదితరులు పాల్గొన్నారు

# కల్కి భగవాన్ కల్యాణోత్సవం లో పాల్గొన్న జగ్గారెడ్డి





**ప్రజా జ్యోతి ప్రతినిధి:సంగారెడ్డి** పట్టణం లో పిఎస్ఆర్ గార్డెన్ లో కల్కి భగవాన్ భక్త బృందం ఆధ్వర్యం లో కల్కి భగవాన్ మూర్తులకు కల్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీ పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి హాజరయ్యారు. కల్కి భగవాన్ దంపతుల విగ్రహ మూర్తులకు పూలమాలలు సమర్పించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ కల్కి భగవాన్ కృపా కటాక్షాలు ప్రజలందరి పై ఉండాలని ప్రజలందరూ సుఖ శాంతులతో జీవించాలని ఆకాక్షించారు. ప్రతీ ఏటా క్రమం తప్పకుండా కల్యాణం నిర్వహిస్తున్న కల్కి భగవాన్ భక్త బృందాన్ని ఆయన అభినందించారు. కల్కి భగవాన్ ఆలయ కోసం స్థలాన్ని సేకరించామని , ఆలయ నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నామని నిర్వాహకులు జగ్గారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఆలయ నిర్మాణం కోసం తన పూర్తి సహకారాన్ని అందిస్తానని ఈ సందర్భంగా కల్కి భక్త బృందానికి జగ్గారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, కల్కి భక్త బృంద సభ్యులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వీరభద్రీయుల సంక్షేమానికి సంపూర్ణ సహకారం

## -ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి







**పటాన్ చెరు(ప్రజాజ్యోతి)** పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని వీరభద్రీయుల సంక్షేమానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ అన్నారు. ఇస్నాపూర్ వీరభద్రియుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముత్తంగి డివిజన్ పరిధిలో గల భవన నిర్మాణ స్థలంలో నూతనంగా ఏర్పాటు చేసిన బోరును ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..అన్ని వర్గాల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఇస్నాపూర్ వీరభద్రియుల సంక్షేమం కోసం ఇప్పటికే సొంత నిధులతో 200 గజాల స్థలం అందించడం జరిగిందని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లోనూ అండగా ఉంటానని భరోసానిచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఉపేందర్, యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు నర్రా బిక్షపతి, కుమార్ గౌడ్, ప్రభాకర్, మేరాజ్ ఖాన్, సందీప్, రామకృష్ణ, సంఘం అధ్యక్షులు గట్టు శ్రీనివాస్, పటాన్ చెరు అధ్యక్షులు చవ్వ కొండల్, తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ అసెంబ్లీకి క్రైస్తవ మైనారిటీ కోఆర్డినేటర్‌గా అస్మా



**జహీరాబాద్, జూన్ 07(ప్రజా జ్యోతి న్యూస్)** జిబి గార్డెన్ మెమోరియల్ మెథడిస్ట్ సెంట్రల్ చర్చి కమిటీ వారు హోసన్నా మినిస్ట్రీస్ సంఘశీ వారు ఘనంగా సన్మానిశీచడశీ జరిగింది. పాస్టర్ల ప్రత్యేక ప్రార్థనలతో, చర్చి పెద్దలు, కమిటీ సభ్యులు, డబ్ల్యూ.ఎస్.సి.ఎస్ కమిటీ, సంఘస్తులు అస్మా ని శాలువా, పుష్పగుచ్ఛంతో సత్కరించి, ఆమె కొత్త బాధ్యత కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రైస్తవ సమాజానికి సేవ చేయడంలో ఆమెకున్న నిబద్ధతను వారు ప్రశంసించారు. జహీరాబాద్ అసెంబ్లీ లోని క్రైస్తవ మైనారిటీల సంక్షేమం కోసం ఆమె చిత్తశుద్ధితో పని చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. అస్మా మాట్లాడుతూ పథకాలపై అవగాహన కల్పించడం, అర్హత ఉన్న ప్రతి క్రైస్తవ కుటుంబానికి విద్య, స్వయంఉపాధి జీవనో పాధి కోసం ప్రభుత్వ సహాయం అందేలా చూడటం తన ప్రాధాన్యత అని ఆమె అన్నారు. ఈ బాధ్యతను నిజాయితీగా నెరవేర్చడానికి సమాజం యొక్క ప్రార్థనలు సహకారాన్ని ఆమె కోరారు. ఈ కారీక్రమంలో చర్చి పెద్దలు సత్యానందం, నిరంజన్, దేవదాస్, వినయ్ కుమార్, లాజర్, ప్రభాకర్, మోసెస్, తబిత, రోజీ సోలమన్, రజిని రాణి సంఘస్తులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ మొహల్లా, గర్శివాడ నెం.13లో బోర్‌వెల్ ఏర్పాటు



**జహీరాబాద్, జూన్ 07(ప్రజా జ్యోతి న్యూస్)** జహీరాబాద్ మొహల్లాలోని గర్శి వాడ నెం.13 లో ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మున్సిపాలిటీ కౌన్సిలర్ సయ్యద్ అతీకుర్ రెహమాన్ హక్కానీ తన సొంత ఖర్చుతో వాడ ప్రజల తాగునీటి కోసం ఒక బోర్‌వెల్‌ను ఏర్పాటు చేశారు. దీనిని రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ ఉజ్జ్వల్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి చార్మీన్ మున్సిపాలిటీ మహమ్మద్ యూనస్, నరసింహు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాల సంక్షేమ ప్రయోజనాలను ప్రజల ఇంటి వద్దకే తీసుకురావడానికి, ప్రాథమిక ప్రజా సౌకర్యాలను కల్పించడమే తమ ప్రధాన ప్రాధాన్యత అని మున్సిపాలిటీ కౌన్సిలర్ సయ్యద్ అతీకుర్ రెహమాన్ హక్కానీ, కాంగ్రెస్ నాయకుడు సయ్యద్ వాజిద్ హక్కానీ తెలిపారు. ఈ సందర్భంగా వారు సాధ్యమైన అన్ని చర్యలు తీసుకున్నారు. మంకాల్ సుభాష్, మున్సిపాలిటీ మాజీ చైర్మన్ ఇనాయత్ అలీ జమీల్ అహ్మద్ వాగర్ వసీం గౌరీ పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వార్డు సమావేశాలు



**అందోల్, జూన్ 7 (ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపట్టిన ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా అందోల్-జోగిపేట పుర పాలక సంఘం పరిధిలో వార్డు సమావేశాలు నిర్వహిస్తున్నట్లు కమిషనర్ తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశాల్లో డ్రగ్స్ నిర్మూలన, ఎస్ఐఆర్‌పై అవగాహన, సీజనల్ వ్యాధుల నివారణ, ఇంకుడు గుంతల నిర్మాణం అవసరం తదితర ప్రజా ప్రయోజన అంశాలపై చర్చించి అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 8న వార్డు నంబర్లు 1, 2, 3, 9, 20లకు సంబం ధించిన సమావేశం జోగిపేట మార్కెట్ గంజ్‌లో ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు. వ్యవసాయ, వైద్య ఆరోగ్య శాఖలతో పాటు ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొననున్నందున ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కమిషనర్ తిరుపతి కోరారు.

## ప్రపంచానికి ప్రేమించడం నేర్పించిన విప్లవకారుడు బుద్ధుడు

**శాంతి ఫౌండేషన్ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర భీమ్ ఆర్మీ చీఫ్ సిద్దు రావణ్**





**జహీరాబాద్, జూన్ 07(ప్రజా జ్యోతి న్యూస్)**విప్లమంటే యుద్ధాలు కత్తులు నెత్తురు కాదు శాంతి సమత సమానత్వం కోసం చేసే తిరుగుబాటు ఆ తిరుగుబాటు చేయలేని ఈ ప్రజలు వేల ఏళ్లుగా బానిసలుగానే బ్రతుకు తున్నారు.బానిసలుగానే చస్తున్నారు ఈ బానిసత్వాన్ని రూపుమాపడానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు బుద్ధుని మార్గాన్ని ఆచరిస్తూ భారత రాజ్యాంగ రూపకర్తగా మరియు ప్రముఖ సంఘ సంస్కర్తగా అంటరానితనం, కుల వివక్షతకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడారు. ఆయన స్వతంత్ర భారతదేశపు తొలి న్యాయశాఖ మంత్రిగా పనిచేశారు. వీటన్నిటికీ మూల కారణం రాజ్యాధికారమే అని గ్రహించి రాజ్యాధికారం లక్ష్యంగా పనిచేస్తూ అనేక మందికి దిక్సూచిగా నిలిచారని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆలోచన విధానాన్ని అమలుపరిచే విధంగా రాజ్యాధికారమే మా లక్ష్యం అని రాజ్యాధి కారమే మా తుది గమ్యస్థానమని శాంతి ఫౌండేషన్ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర భీమ్ ఆర్మీ చీఫ్ సిద్దు రావణ్ తెలిపారు. ఈ సందర్భంగా బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జహీరాబాద్ కమిటీ వారు శాంతి ఫౌండేషన్ చైర్మన్ మరియు తెలంగాణ భీమ్ ఆర్మీ చీఫ్ సిద్దు రావణ్ ని ముఖ్యఅతిథిగా ఆహ్వానిస్తూ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమాలో బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా కమిటీ సభ్యులు, మహిళలు యువకులు టీం (ఎస్ ఆర్ కె) సభ్యులు వివిధ గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆలయం వద్ద షెడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన నీలం మధు







**పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు..**

**పటాన్ చెరు(ప్రజాజ్యోతి)** ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధి ఇస్నాపూర్ గ్రామంలో పెద్దమ్మ దేవాలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం నూతనంగా నిర్మించ తలపెట్టిన షెడ్డు నిర్మాణ పనులకు మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ శంకుస్థాపన చేశారు. ఆలయానికి వచ్చే భక్తులు ఎండకు, వానకు పడుతున్న ఇబ్బందులను గమనించిన స్థానికులు, ఆలయ కమిటీ సభ్యులు ఈ విషయాన్ని నీలం మధు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై తక్షణమే స్పందించిన ఆయన, ప్రభుత్వ నిధుల మంజూరు ప్రక్రియ కోసం వేచి చూడకుండా, భక్తుల కష్టాలను తీర్చడమే ధ్యేయంగా తన సొంత నిధులతోనే ఈ షెడ్డు నిర్మాణాన్ని చేపట్టేందుకు ఉదారంగా ముందుకు వచ్చారు. ఆదివారం ఆలయ ప్రాంగణంలో కౌన్సెలర్ మల్లేశ్వరి కుమారుడు మణికంఠ నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న నీలం మధు, అమ్మవారికి ప్రత్యేక అర్చనలు చేశారు. అనంతరం షెడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేసి శంకుస్థాపన చేసి నిర్మాణ వ్యయాన్ని నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇస్నాపూర్ పెద్దమ్మ తల్లి దేవాలయానికి ప్రతి వారం నియోజకవర్గ నలుమూలల నుండి వేలాది మంది భక్తులు వస్తుంటారని, ముఖ్యంగా పండుగలు, జాతరల సమయంలో సరైన నీడ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తన దృష్టికి వచ్చిందన్నారు. ఆధ్యాత్మిక భావన సమాజంలో శాంతిని పెంపొందిస్తుందని, అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు కనీస వసతులు కల్పించాలనే సంకల్పంతో ఈ నిర్మాణాన్ని తలపెట్టినట్లు వివరించారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేసి, భక్తులకు అందుబాటులోకి తీసుకువస్తామని, ప్రజాసేవలోనూ, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లోనూ తాను ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు. భక్తుల ఇబ్బందులను గుర్తించి, రాజకీయాలకు అతీతంగా సొంత ఖర్చులతో నీడను కల్పించేందుకు ముందుకు రావడంపై ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు నీలం మధును శాలువాతో ఘనంగా సన్మానించి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లేశ్వరి మణికంఠ, కౌన్సిలర్స్ మన్నే రాఘవేంద్ర, వెంకటేష్ నాయక్, సంగన్నగారి గోపాల్, సందీప్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు రాఘవేంద్ర, శంకర్, సంజీవ, ఆంజనేయులు, కృష్ణ, రాజు, మున్సిపాలిటీ కాంగ్రెస్ ముఖ్య నాయకులు, యువకులు, భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అడవుల రక్షణతోనే పచ్చని భవిష్యత్తు

**6వ రోజుకు చేరిన అడవి పరిశుభ్రత**

**పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత: అధికారులు**



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** అడవులను కాపాడుకుంటూ, పర్యావరణాన్ని పరిరక్షించుకున్నప్పుడే భవిష్యత్ తరాలకు హరిత వాతావరణం అందుతుందని మెదక్ జిల్లా అటవీ అధికారులు అభిప్రాయపడ్డారు. 'ప్రజా పాలన-- ప్రగతి ప్రణాళిక'లో భాగంగా నర్సాపూర్ అటవీ పరిధిలో, 'స్వాన్' స్వచ్ఛంద సంస్థ సహకారంతో చేపట్టిన అడవి పరిశుభ్రత కార్యక్రమం శనివారం నాటికి విజయవంతంగా ఆరో రోజుకు చేరింది. ప్లాస్టిక్ రహిత నర్సాపూర్ లక్ష్యంగా సాగుతున్న ఈ శ్రమదానాన్ని అధికారులు అభినందించారు. జిల్లా అటవీ అధికారి జోజి మార్గదర్శకత్వంలో, నర్సాపూర్ రేంజ్ అధికారి దివ్య నేతృత్వంలో జరిగిన ఈ క్లీన్-అప్ డ్రైవ్‌లో సుమారు 300 మందికి పైగా స్వచ్ఛంద కార్యకర్తలు, విద్యార్థులు, అటవీ సిబ్బంది పాల్గొన్నారు. అడవిలో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరివేసి, పర్యావరణంపై ప్రజల్లో చైతన్యం కల్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారులు సిద్దిరామ్ సింగ్, పృథ్వీరాజ్, సెక్షన్ అధికారులు సాయిరామ్, మల్లేశం, ఓం ప్రకాష్, రాజమణి, శ్రీధర్, కలీముద్దీన్, బీట్ ఆఫీసర్లు, అర్బన్ పార్క్ సిబ్బంది, బేస్ క్యాంప్ సిబ్బంది, మెదక్ జిల్లా రేంజ్ సిబ్బంది, స్వాన్ ఎన్జీఓ హైదరాబాద్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రైసింగ్ మెడోస్ వెంచర్ అక్రమ భారి ప్రహరీ గోడ నిర్మాణం..

రైతులు పొలాలకు వెళ్లే దారులు కబ్జా.
సంబంధితఅధికారులకు పత్రికల్లో కథనాలు కనిపించవా
వ్యవసాయదారులకు దారులు మోసిన వెంచర్.
నోటీసులకే పరిమితమైన పంచాయతీ కార్యదర్శి.
చర్యలు శూన్యం.








**కొండాపూర్ ప్రజా జ్యోతి**
కొండాపూర్ మండల పరిధిలోని మునిదేవుని పల్లి గ్రామ శివారులో రైసింగ్ మెడోస్ వెంచర్ లో గేటెడ్ కమ్యూనిటీ అనుమతులు లేకుండా చుట్టు ప్రహరీ గోడలు నిర్మించి ప్రధాన ద్వారం వద్ద ఆర్చులు ఏర్పాటు చేసి గేట్లు బిగించి చుట్టుపక్కల రైతులకు పొలాలకు వెళ్లేందుకు రోడ్లు మూసివేశారు గతంలో అధికారులకు విన్నవించుకున్న ఇప్పటివరకు రైతులు పొలాలకు వెళ్లేందుకు రహదారులు ఇవ్వకుండా ఇబ్బందుల గురి చేస్తున్నారు.

**జిల్లా అధికారులు ఆదేశించిన చర్యలు శూన్యం**
రైతులకు దారి లేకుండా ప్రహరీ గోడలు నక్ష బాటలు, నీటిపారుదల కాలువలు పూడ్చివేత వెంచర్ నిర్వాహకులు నక్ష బాటలను, నీటిపారుదల కాలువలను పూడ్చివేసి నిర్మాణాలు చేపట్టారని ఆరోపణలు ఉన్నాయి. ఎన్టీఎల్ పరిధిలో రోడ్లు, భవనాలు నిర్మించారని స్థానికులు చెబుతున్నారు. దీనివల్ల వర్షాకాలంలో నీటి ప్రవాహం అడ్డంకులు ఏర్పడి పంటలకు నష్టం వాటిల్లిన సందర్భాలు కూడా ఉన్నాయని రైతులు వాపోతున్నారు.

**కలెక్టర్ ఆదేశాలు అమలు శూన్యం**
ఆరు నెలల క్రితం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయగా, రెవెన్యూ, గ్రామపంచాయతీ, డిటిసిపి అధికారులతో కమిటీ ఏర్పాటు చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించినట్లు సమాచారం. జనవరి 20న డిటిసిపి జిల్లా అధికారి, మండల రెవెన్యూ, పంచాయతీ అధికారులు కలిసి పలు వెంచర్లను పరిశీలించి అక్రమ నిర్మాణాలను తొలగించాలని సూచించినప్పటికీ, ఇప్పటివరకు అమలు కాలేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అనుమతులకు మించి నిర్మాణాలు ప్రారంభ దశలోనే చర్యలు తీసుకుంటే సమస్యలు తీరేవిప్రారంభ అనుమతులకు మించి నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత శాఖలు నోటీసులకే పరిమితం అవుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. నిర్మాణాలు పూర్తయ్యాక చర్యలు తీసుకోవడం కంటే, ప్రారంభ దశలోనే కఠిన చర్యలు తీసుకుంటే ప్రజలకు ఇబ్బందులు ఉండవని నిపుణులు సూచిస్తున్నారు.

**జిల్లా అధికారులను పంచాయతీ లెక్క చేయరా**
మునిదేవునిపల్లి గ్రామ శివారులోని రైజింగ్ మెక్ డోన్స్ హెల్మెట్స్ వెంచర్ నిర్వాహకులు చుట్టూ రోడ్లు వదలకుండా వ్యవహరిస్తున్నారని, గ్రామపంచాయతీ నోటీసులు జారీ చేసినా మార్పు లేదని సమాచారం. అధికారుల ఆదేశాలు అమలు కాకపోవడం ప్రజల్లో అనుమానాలకు తావిస్తోంది.కాలువలు, కుంటలు పూడ్చివేతతో నీటి నిల్వ కాలువలు, కుంటలు పూడ్చివేయడం వల్ల వర్షాకాలంలో నీరు నిలిచిపోవడం, వరద ముప్పు పెరగడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. భవిష్యత్తులో మరిన్ని ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందని ప్రజలు హెచ్చరిస్తున్నారు. అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలి ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుని, నిబంధనల ప్రకారం నిర్మాణాలు జరిగేలా చూడాలని గ్రామస్థులు, రైతులు కోరుతున్నారు. లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరిస్తున్నారు.

## వార్డుల అభివృద్ధికి నిరంతరం కృషి

**మున్సిపల్ చైర్‌పర్సన్ మాచునూరి లక్ష్మీ**



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** పట్టణ ప్రజల తాగునీటి ఇబ్బందులను తీర్చడమే మున్సిపాలిటీ ప్రథమ కర్తవ్యంగా, వార్డులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ మాచునూరి లక్ష్మి అన్నారు. ఆదివారం 14వ వార్డు హనుమాన్ దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, నూతనంగా ఏర్పాటు చేసిన బోరు మోటారును ఆమె ప్రారంభించారు. అనంతరం చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. ప్రజల అవసరాలకు అనుగుణంగా తాగునీటి సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తున్నట్లు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, కౌన్సిలర్లు సరళ ఆంజనేయులు గౌడ్, శ్రీకాంత్, సుధీర్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## స్పీడ్ అప్ గా ధాన్యం కొనుగోలు

**జిల్లా వ్యాప్తంగా 81,266 మంది రైతుల నుంచి 3,75,471,120 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు62,363 మంది రైతులకు 664,67 కోట్ల రూపాయలు చెల్లింపులు పూర్తి జిల్లావ్యాప్తంగా 260 ధాన్యం కొనుగోలు కేంద్రాలు మూసివేత**

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 07:** మెదక్ జిల్లాలో ధాన్యం కొనుగోలు స్పీడ్ అప్ గా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా 81,266 మంది రైతుల నుంచి 3,75,471,120 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 62,363 మంది రైతులకు 664,67 కోట్ల రూపాయలు చెల్లింపులు పూర్తి చేశామని, జిల్లావ్యాప్తంగా 260 ధాన్యం కొనుగోలు కేంద్రాలు మూసివేసినట్లు తెలిపారు. ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని, రైతులు అధైర్య పడొద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని ఆదివారము ఒక ప్రకటనలో తెలిపారు.

# కొండాపూర్ లో అనుమతుల పేరుతో అక్రమ నల్లమట్టి రవాణా..

**అనుమతులు లేకుండా రాత్రి వేళలో మట్టి రవాణా.**

**కొండాపూర్ పెద్ద చెరువులో అక్రమాలు.**

**నిరంతరం లారీలు, ట్రిప్పర్ల ప్రయాణం తో రహదారులకు దెబ్బ.**








**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్** కొండాపూర్ పెద్ద చెరువు సర్వే నెం. 536 భూమి నుండి అనుమతుల పేరుతో జరుగుతున్న అక్రమ నల్లమట్టి తరలింపును నిలిపివేసి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కొండాపూర్ మండల కేంద్రంలోని పెద్ద చెరువు సర్వే నంబర్ 536 శిఖం భూమిలో నుంచి నల్లమట్టిని కొందరు ప్రైవేట్ వ్యాపారస్తులు అనుమతుల పేరుతో భారీ స్థాయిలో ఇతర ప్రాంతాలకు, ముఖ్యంగా ఇటుక బట్టీలకు తరలిస్తూ వ్యాపారం నిర్వహిస్తున్నారు. ఈ నల్లమట్టి తరలింపులో ఉపయోగిస్తున్న భారీ లారీలు, ట్రిప్పర్లు మండల కేంద్రం మీదుగా నిరంతరం రాకపోకలు సాగించడం వల్ల రహదారులు దెబ్బతింటున్నాయి. ప్రభుత్వ కస్తూర్బా బాలికల విద్యాలయం, మహిళా జూనియర్ కళాశాల, పాఠశాలలు మరియు వివిధ ప్రభుత్వ కార్యాలయాల సమీపంలో ఈ వాహనాల రాకపోకల కారణంగా విద్యార్థులు, ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే పలుచోట్ల ప్రమాదాలు కూడా చోటుచేసుకున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనల ప్రకారం పరిమిత లోతు వరకు మాత్రమే మట్టిని తీయవలసి ఉండగా, సుమారు ఐదు మీటర్ల వరకు తవ్వకాలు జరుగుతున్నాయని స్థానిక ప్రజలు పేర్కొంటున్నారు. పగటి సమయంలో సంబంధిత శాఖల పర్యవేక్షణలో మాత్రమే తరలించాల్సిన మట్టిని రాత్రి వేళల్లో కూడా తరలిస్తున్నారు. దీనివల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతినడంతో పాటు చెరువు భద్రతపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంపై వెంటనే సమగ్ర విచారణ చేపట్టి, అక్రమంగా నల్లమట్టి తరలింపు వెంటనే నిలిపివేయడంతో పాటు బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, రహదారుల పరిరక్షణకు తగిన చర్యలు చేపట్టాలని, ప్రజల ప్రాణ, ఆస్తి భద్రతకు భరోసా కల్పించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## వివాహేతర సంబంధం.. సైనికుడి దారుణ హత్య !



**మెదక్ ప్రతినిధి (ప్రజాజ్యోతి) జూన్ 07:** వివాహేతర సంబంధం ఓ సైనికుడి దారుణ హత్యకు దారితీసింది. కట్టుకున్న భార్య ఆమె తల్లిదండ్రులు, సోదరుడితో కలిసి ఘాతుకానికి పాల్పడింది. మెదక్ జిల్లా కేంద్రంలో ఆదివారం చోటుచేసుకున్న ఈ ఘటన తీవ్ర కలకలం రేపింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ మండలం ర్యాలమడుగు గ్రామానికి చెందిన పుంటికూర కుమార్ గౌడ్(50) భార్య పద్మ ఇద్దరు కూతుళ్లతో మెదక్ పట్టణంలోని మిలిటరీ కాలనీలో నివాసం ఉంటున్నారు. ఆర్మీలో ఉద్యోగం చేస్తున్న కుమార్ గౌడ్ ఇటీవల స్వగృహానికి వచ్చినట్లు తెలిపారు. కాగా కుమార్ కు మరో మహిళతో అక్రమ సంబంధం ఉండటంతో భార్యభర్తల మధ్య తరచూ గొడవలు జరిగినట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆదివారం మరో మహిళలతో ఉన్న కుమార్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న భార్య, అత్తమామ, బావమరిదితో పాటు ఇతర వ్యక్తులు కుమార్ గౌడ్ దాడికి పాల్పడగా ఆయన మృతి చెందాడు. విషయం తెలుసున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. నిందితులు పద్మ, ఆమె తల్లిదండ్రులు రామకృష్ణా గౌడ్, ఎల్లమ్మ, సోదరుడు సంతోష్ పోలీసులకు లొంగిపోగా, ఇతర గుర్తుతెలియని వ్యక్తుల గురించి ఆరా తీస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## మృగశిర కార్తి ఇంగువ బెల్లం ఔషధం పంపిణీ -----



**రామాయంపేట జూన్ 7 ప్రజా జ్యోతి రామాయంపేట్**

**రామాయంపేట పట్టణంలోగత 20** సంవత్సరాలుగా సాంప్రదా య ఆయుర్వేదిక్ ఇం గువ బెల్లం ఇతర ఔషధాలతో మృ గశిర కార్తి ఉచిత బెల్లం పం పిణి రామాయం పేట కు చెందిన బొంతల సత్యనా రాయణ యువ జ్యోతి స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వ హించడం జరు గుతుంది. సోమ వారం రో జున రా మా యం పేట గాంధీ విగ్రహం వద్ద ఉదయం ఆరు గంటల నుండి ఔషధ పంపిణీ జరుగును కావున అందరూ విచ్చేసి ఔషధాన్ని స్వీకరించి సంవత్సరమంతా ఆరోగ్యంగా ఉండాలని ఆయన తెలిపారు

## జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**-- రైతులకు ఊరట.**



**కల్హే ర్. 7.జూన్.** ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లా లోని నారాయణ ఖేడ్ మండల కేంద్రానికి సమీపంలోని కల్హే ర్ లోని వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఈరోజు ప్రారంభించారు. వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడు చంద్రమౌళి గంగారెడ్డి., ఉపాధ్యక్షుడు దాసరి చిన్న గంగారాం తదితరులు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అతిథిగా కల్హే ర్ సర్పంచ్, కోడి గంగారాం. ఉపసర్పంచ్, మహేష్. మాజీ సర్పంచ్ భూరుగుల పోచయ్య. సీనియర్. ప్రజా నాయకులు.మహిపాల్ రెడ్డి వీర్ శెట్టి ..ప్రజాప్రతినిధులు, రైతులు మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు. కొనుగోలు కేంద్రం ప్రారంభం కావడంతో రైతులు తమ జొన్నలను స్థానికంగానే విక్రయించే అవకాశం లభించిందని ఆనందం వ్యక్తం చేశారు. వ్యవసాయ పరపతి సంఘం సెక్రెటరీ బైరు భాస్కర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు పండించిన ప్రతి గింజ కొనుగోలు వరకు స్థానిక ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రంలో అమ్ముకోవాలని ప్రతి ఒక్కరికి క్రమ పద్ధతిలో కొనునుగులు చేయడం జరుగుతుందని తెలిపారు ఇట్టి సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని రైతులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కేంద్రం ద్వారా రైతులకు గిట్టుబాటు ధర. 3699.లభించడంతో పాటు మధ్యవర్తుల ఇబ్బందులు తగ్గుతాయని తెలిపారు. రవాణా ఖర్చులు కూడా తగ్గి రైతులకు ఆర్థికంగా ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. రైతులు ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను పాటించి తమ పంటను కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని అధికారులు సూచించారు. ఈ కేంద్రం ప్రారంభంతో పరిసర గ్రామాల రైతులకు కూడా ఎంతో మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో నంచర్లలో జామ తోట దగ్ధం

**పెగడపల్లి :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం నంచర్ల గ్రామంలో గోలి రాజేందర్ రెడ్డి అనే రైతుకు చెందిన జామ తోట ఆదివారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైంది. గ్రామ సమీపంలోని తన వ్యవసాయ భూమిలో రాజేందర్ రెడ్డి రెండు ఎకరాల్లో జామ తోటను సాగు చేశారు. ఆదివారం ఉదయం తోట పక్కనే వదులుగా ఉన్న తీగలు గాలికి చెట్టుకు తగలడంతో షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగి జామ తోటకు అంటుకున్నట్లు తెలిపారు. దీంతో రెండు ఎకరాల్లోని జామ తోట పూర్తిగా దగ్ధమైందని బాధిత రైతు తెలిపారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని, ప్రభుత్వం ఆర్థిక సాయం చేసే ఆదుకోవాలని రైతు రాజేందర్ రెడ్డి కోరారు.

## ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించిన విద్యార్థినికి సన్మానం

**ధర్మారం :** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం ఖిలావనపర్తి గ్రామానికి చెందిన మేకల సౌమ్య అనే విద్యార్థిని బాసరలో ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించగా ఆమెను గ్రామ సర్పంచ్ మోతె కనకయ్య ఆధ్వర్యంలో సన్మానించారు. ధర్మారం మోడల్ స్కూల్ లో 2025- 26 విద్యా సంవత్సరంలో టెన్త్ చదివిన సౌమ్య 600 మార్కుల గాను 562 మార్కులు సాధించింది. సదరు విద్యార్థికి ట్రిపుల్ ఐటీ లో సీటు వచ్చింది. దీంతో ఆదివారం విద్యార్థిని సౌమ్యను ఆ గ్రామంలో సర్పంచ్ మోతె కనకయ్య ఆధ్వర్యంలో స్థానికుడు మోతె వెంకటేష్, వార్డు సభ్యులు తోడేటి సాగర్ శాలువాతో సన్మానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కనకయ్య మాట్లాడుతూ విద్యార్థిని సౌమ్య ప్రాథమిక విద్యాభ్యాసాన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో, ఉన్నత విద్యను ధర్మారం మోడల్ స్కూల్లో చదివి టెన్త్ లో 562 మార్కులు సాధించడం హర్షనీయమని అన్నారు. సౌమ్య తండ్రి ఉపాధి కోసం గల్ఫ్ దేశంలో ఉండటం, తల్లి గ్రామంలో కూలీగా పనిచేస్తుందని వారి శ్రమను గుర్తించి రేయింబవళ్ళు కష్టపడి చదివి బాసర ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించడం ఆనందదాయకంగా ఉందని ఆయన కొనియాడారు. విద్యార్థిని సౌమ్య స్ఫూర్తితో గ్రామంలోని మిగతా విద్యార్థులు టెన్త్ లో టాప్ మార్కులు సాధించి బాసరలో సీటు సాధించేందుకు ప్రయత్నించాలని సర్పంచ్ కనకయ్య సూచించారు.

## రామగుండం బల్దియాలో సండే సందడి.. ఆసనాలు.. ఆటలతో గడిపిన అధికారులు, ప్రజా ప్రతినిధులు

**కోల్ :** రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో హ్యాపీ సండే సందడి నెలకొంది. అధికారులు, ప్రజా ప్రతినిధులు ఆసనాలు.. ఆటలు పాటలతో ఆనందంగా గడిపారు. ఆరోగ్య కరమైన జీవనాన్ని ప్రోత్సహించడానికి 'హ్యాపీ సండే' కార్యక్రమం అవసరమని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన హ్యాపీ సండే కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత మార్చి నెలలో కూడా ఈ హ్యాపీ సండే కార్యక్రమాన్ని గోదావరి నది లో చెత్త ఏరి వేసిన తరువాత క్రీడా పోటీలు నిర్వహించి ఘనంగా చేపట్టినట్లు చెప్పారు. డిజిటల్ స్క్రీన్స్ కు అలవాటు పడి శారీరక , మానసిక సామర్థ్యాన్ని పెంచే యోగా, క్రీడలలో ప్రజలు భాగస్వాములు కాకపోవడం వల్ల రోగాల బారిన పడి హాస్పిటల్ చుట్టూ తిరుగుతూ డబ్బులు ఖర్చు పెట్టు కోవాల్సిన దుస్థితి అలాగే అనేక ఇబ్బందులు పడే పరిస్థితి కూడా తలెత్తుతుందని అన్నారు. ఈ నేపథ్యంలో మెట్రో నగరాలకు మాత్రమే పరిమితమైన ఈ కార్యక్రమాన్ని స్థానికంగా నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఆరోగ్యం పై ఇప్పటికే కొంత మేర స్పృహ వచ్చిశీదని నగరంలోని మైదానాలలో చాలా మంది కనిపిస్తున్నారని అన్నారు. ఇది శుభ పరిమాణమని అన్నారు. రామగుండం నగరాన్ని ఆరోగ్య

# "సామరస్య పరిష్కారమే శాశ్వత పరిష్కారం "

**జూన్ 20న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**సత్వర న్యాయ పరిష్కారానికి లోక్ అదాలత్ ఉత్తమ వేదిక**

**ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు**




**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 07 :** ప్రజలకు తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో న్యాయం అందించేందుకు నిర్వహించబడుతున్న జాతీయ లోక్ అదాలత్‌ను మెదక్ జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవా లని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఈ నెల 20వ తేదీన నిర్వ హించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో వివిధ రకాల పెండింగ్ కేసులు, ట్రాఫిక్ చలానాలు, రాజీకి అవకాశం ఉన్న క్రిమినల్ కేసులు, కుటుంబ వివాదాలు, సివిల్ వివా దాలు తదితర అంశాలను పరస్పర అంగీకారంతో త్వరితగతిన పరిష్క రించుకునే అవకాశం ఉందని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా కేసులు పరిష్కారమైతే దీర్ఘకాలిక న్యాయ ప్రక్రియ నుంచి ఉపశమనం లభించడంతో పాటు సమయం, ధనం ఆదా అవుతాయని పేర్కొన్నారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న వివాదాలను సామరస్య పూర్వకంగా ముగించే దుకు ఇది మంచి అవకాశమని తెలిపారు. ప్రజలు తమ కేసులకు సంబంధించిన వివరాలను సంబంధిత కోర్టులు, న్యాయవాదులు లేదా పోలీసు అధికారులను సంప్రదించి లోక్ అదాల త్‌లో పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచిం చారు. జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియో గించుకుని పరస్పర అవగాహనతో తమ వివాదాలను ముగించు కోవాలని ఎస్పీ కోరారు.

# యాత్రకు వెళ్లిన కుటుంబంపై దొంగల కన్ను






**తాళం వేసిన ఇల్లు టార్గెట్.. లక్షన్నర నగదు, బంగారం మాయం!**

**తూప్రాన్ (ప్రజాజ్యోతి) జూన్ 07:** మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలోని లక్ష్మీనగర్ కాలనీలో చోరీ ఘటన స్థానికంగా కలకలం రేపింది. కుటుంబంతో కలిసి తిరుపతి తీర్థయాత్రకు వెళ్లిన ఓ విద్యుత్ శాఖ ఉద్యోగి ఇంటిని లక్ష్యంగా చేసుకున్న దొంగలు భారీ మొత్తంలో నగదు, బంగారు ఆభరణాలు అపహరించారు. మనోహ రాబాద్ మండలం కాళ్లకల్ విద్యుత్ శాఖలో లైన్‌మ్యాన్‌గా పనిచేస్తున్న చంద్రమౌళి కుటుంబ సభ్యులతో కలిసి మే 29న తిరుపతికి వెళ్లారు. జూన్ 7 తెల్లవారుజామున ఇంటికి చేరుకున్న ఆయనకు ఇంటి తాళాలు పగులగొట్టిన దృశ్యం కనిపించింది. ఇంట్లోకి వెళ్లి పరిశీలించగా బెడ్‌రూమ్‌లోని బీరువాలు తెరిచి సామగ్రి చిందరవందరగా పడివుండటంతో చోరీ జరిగిన విషయం వెలుగులోకి వచ్చింది. దొంగలు సుమారు 5 తులాల బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు, ల్యాప్‌టాప్‌తో పాటు రూ. 1.50 లక్షల నగదును ఎత్తుకెళ్లినట్లు బాధితుడు తెలిపాడు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం క్లూస్ టీమ్ సహాయంతో ఆధారాలు సేకరించారు. సీఐ వెంకటరాజా గౌడ్, ఎస్ఐ యాదగిరి ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, ఇంటిని ఎక్కువ రోజులు ఖాళీగా ఉంచే సమయంలో విలువైన వస్తువులను ఇంట్లో భద్రపరచవద్దని సూచించారు. అలాగే ప్రతి ఇంటికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం, అనుమానాస్పద వ్యక్తుల సంచారం కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.